"ఏమండి" పోస్టుమేన్ వచ్చి వెళ్ళాడా? అబ్బాయి దగ్గర నుంచి జవాబు రాలేదా? అయినా ' అంటూ అర్థోక్తిలోనే ఆగి పోయింది అప్పుడే పెరట్లో పసుపు కొట్టించటం పూర్తి చేసి హాల్లోకి వచ్చిన అన్నపూర్ణ

వాలు కుర్చీలో పడుకుని తల పైకెత్తి, చూర్లో గూడు బయటికి ముక్కులు చాపిన పిల్లలకి మేత అందిస్తున్న తల్లి పిచిక కేసి సాలోచనగా చూస్తూ నిశ్శబ్దంగా, గంభీరంగా ఉన్న రఘునాథంను చూసి మాట మధ్యలోనే ఆగిపోయింది అన్నపూర్ణ అలా ఆగిపోవటాన్ని కారణం లేకపోలేదు

నిశ్శబ్దంగా కూర్చుని గంభీరంగా ఆలోచిస్తున్న భర్తని చూసినప్పుడల్లా అన్నపూర్ణ గుండె గతుక్కు మంటుంది ఏమంటే, రఘునాథం సాధారణంగా ఏమి మాట్లాడకుండా, ఒక మూల కూర్చునే మనిషి కాదు స్నేహితులతోనో, భార్య తోనో, ఎవరూ లేకపోతే ఆఖరికి పక్కింటి పాపాయితోనో హుషారుగా కబుర్లు చెబుతూ, తను నవ్వుతూ, ఇతరుల్ని నవ్విస్తూ, అస్తమానూ సందాగా కాలక్షేపం చేసే మనిషి ముభావంగా ఒక్క క్షణం కూర్చునే తరహా కాదు ఆయనా విధంగా ఎప్పుడయినా కూర్చుంటే అందుకు ఏదో విశేషం ఉండి ఉంటుంది అందులోనూ ఆయన మనసులో ఏదో బాధిస్తున్న విషయం ఉంటేనే గాని ఆయన మౌనంగా కూర్చోరు

వెనుకటికో మారు కాపురానికి వచ్చిన రోజుల్లో యిలాగే కూర్చున్నారు- ఆయన ఆప్త మిత్రు డొకడు రైల్ యాక్సిడెంట్‌లో కాలు విరగ్గొట్టు కున్నాడనే వార్త విన్నప్పుడు

ఆ తర్వాత మళ్ళీ అబ్బాయి ఏడాది పిల్లడు, అమ్మాయి చంటి పిల్లగా ఉన్నప్పుడు తను ఏదో అన్నానని కోపం వచ్చి, అక్కడే ఊళ్ళోనే ఆయన చెల్లి పెళ్ళి జరుగుతుంటే వెళ్ళకుండా, యిక్కడ కుర్చీలో కళ్ళ నీళ్ళు పెట్టుకుంటూ విషాదంగా కూర్చున్నారు

మళ్ళీ ఉద్యోగంలో రివర్షన్ వచ్చినప్పుడు అప్పుడూ యింతే

ఇలా ఏదో మనసు బాధపడితేగాని, ఇంత స్తిమితంగా కూర్చో రాయన అందువల్ల ఇటువంటి సమయాల్లో పల్కరించి, రకరకాల ప్రశ్నలతో వేధించి, ఆయన మనస్థిమితాన్ని మరింత చెడ గొట్టడం తనకి ఇష్టం ఉండదు ఒక్క నిముషం పల్కరించకుండా ఉంటే సరి మళ్ళీ ఆయనే సర్దుకుని మామూలు మనిషి అవుతారు

ఇలా ఆలోచించింది కనుకే అంటూ అంటున్న మాటని కూడా మధ్యలో త్రుంచేసింది అన్నపూర్ణ

తిరిగి వంటింట్లోకి వచ్చేసింది కంది గుంత కోసం పప్పు వేయించాలి అప్పడాలు చేయించాలి వెండి కంచం- వెండి చెంబు పురమా యించాలి యిలా ఎన్నని? ఆడపిల్ల పెళ్ళంటే మాటలా? ఇవన్ని ఒక చేతి మీద తనెలా చేస్తుంది? అందుకే పది రోజులు ముందుగా కోడలిని పంపమని అబ్బాయికి ఉత్తరం వ్రాస్తే, ఇప్పటికి జాడా, జవాబు లేదు పోనీ నేను తర్వాత ఫలానా తేదీన వస్తున్నాను ముందు కోడలిని ఫలానా రైలుకు పంపుతున్నానని ఓ కార్డు ముక్క వ్రాయటానికేమి? ఇక్కడ మా అవస్థలేం అర్థంకాక, తనని కానట్టు ఊరకుంటే ఎలాగ? చెల్లెలి పెళ్ళి అంటే తనకి బాధ్యత లేదూ? తల్లి తండ్రులుగా మేం ఎంతో, అన్నగారిగా తనూ అంతేకాదూ? ఉత్తరానికి జవాబు కూడా వ్రాయకుండా ఊరుకున్న కొడుకు ప్రవర్తన చూస్తుంటే అన్నపూర్ణ మనసు కుతకుత లాడిపోయింది.

చెల్లెలి పెళ్ళికి నువ్వో అయిదు వేలు సర్దవలసి ఉంటుందని ఆయన వ్రాసిన ఉత్తరానికి కూడా జవాబు వ్రాయలేదు . దౌర్భాగ్యుడు ఆయ నంతటి పౌరుషం అయిన వ్యక్తి, ఎవర్నీ ఎప్పుడూ నోరు విప్పి అడగని మనిషి- కన్న కొడుకు కదాని చనువుగా వ్రాస్తే తను ప్రవర్తించ వలసిన విధానం ఇదా?

ఈ ఆలోచనలతో అన్నపూర్ణకు చటుక్కున స్ఫురించింది. ఓహో ఆయనలా నిశ్శబ్దంగాను, గంభీరంగానూ కూర్చున్నారంటే ఇంకా ఏమిటో అనుకున్నాను ఇందుకా? ఆయనలా ఆలోచిస్తూ కూర్చున్నారు?. నోరు విడిచి డబ్బు సర్దమని వాడిని ఎందుకడిగాను? అడక్కుండా ఉండినా బాగుండిపోను అని బాధపడుతూ ఉండి ఉంటారు

దానికంతటికి కారణం తనే పాపం ఆయన వద్దంటూనే ఉన్నారు

కుర్ర మొహం వాడేం సర్దుతాడు పోనిద్దు! మనమే ఏ తలో తాకట్టు పెట్టి ఈ కార్యం శుభం అయిందని పిద్దాం! అవసరం అయితే ఈ ఇల్లు తనఖా అయినా పెట్టి డబ్బు తీసుకు వస్తాను కానీ, వాడిని ఇబ్బంది పెట్టడం ఎందుకో కోడలు, వాడు ఆ మహా పట్టణంలో సరదాగా ఉండటానికే సరిపోదు వాడికొచ్చే జీతం పోనిద్దు! అంటుంటే తనే అంగీకరించ లేదు


'కుర్ర మొహం ఏమిటి? రాయండి, నాల్గయిదు వేలు సర్దమని పన్నెండొందలు తెచ్చుకుంటున్న మొగాడు ఆ మాత్రం సర్దలేడా ఏమిటి? రాయండి పర్వాలేదు' అని పెద్ద బలవంతం మీద ముత్తానికి ఏమైతేనేం వ్రాసారు కాని వ్రాసిన మర్నాడు నుంచి-

కుర్ర నాగమ్మ ఉత్తరం అందినప్పటి నుంచి ఎం తంటాలు పడుతున్నాడో ఏమిటో అంటూ గొడవ్వ సాగారు

ఉండండి' వాడి దగ్గర్నుంచి ఏ జవాబూ రాకుండా మీరు కంగారు పడతారు దేనికి? అంటూ వచ్చింది తను

'జవాబు' హు! నా వాదస్తం కాని ఏం వ్రాస్తాడు డబ్బు సర్దగలను, అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేయండి అని వ్రాయాలని మన ఆశ అవునా? అయినా వాడంత డబ్బు ఒక్క మాటూ ఎక్కడ నుంచి తెస్తాడు ఇదీ ఆయన బెంగ

ఒక్క మాటూ కష్టం కనుకే ప్రతీ నెలా యింటికి పదో పరకో పంపరా రేపు చెల్లెలి పెళ్ళికి ఉపయోగ పడుతుంది ఉన్నదంతా నీ చదువులకే ఊడ్చి పెట్టెయ్యటం వలన ఆయన దగ్గరేం మిగల్లేదు పెళ్ళంటే మాటలా? ఒక్క చేతిమీద సర్దుకోవటం 'ఎంత కష్టం?' అంటూ చిలక్కి చెప్పినట్లు చెప్పాను- మొన్న వాడొచ్చినప్పుడు అలాగే నంటూ తలాడించాడు కానీ ఏదీ ఒక్క నెలైనా



# చెల్లెలి పెళ్ళి

బేనాకి వర్మ రాజు

'పంపించాడా? అయినా వాణ్ని ఏం లాభం లెండి? వాడికి పంపించాలనే ఉంటుంది కానీ ఆ మహాతల్లి పడనీయద్దూ' అప్పటి కప్పుడు పైసా కట్నం అక్కర్లేకుండా బంగారం లాంటి పిల్లాడ్ని వళ్ళో వేసుకుంది యిదిగో వాణ్ణిప్పుడు చవట దద్దమ్మని చేసి యింటికి నయాపైసా పంపించ కుండా తయారు చేస్తోంది దొరికింది మహాతల్లి ఇంకా ఏదో చెప్పబోతోంటే ఆయన ఊ కోడితెనా! దానివంటి మీద ఈగ వాలనీయకుండా అడ్డుకుని–

ఊరికే కోడల్ని ఎందుకే ఆడిపోసు కుంటావు? కట్నం లేకపోతేనేం, బంగారు బొమ్మ అబ్బాయి ప్రక్క నది నడుస్తుంటే ఎంత ముచ్చటగా ఉంటుందో చూడ్డానికి? ఆ నెమ్మది, వినయం! ఆ లక్షణాలన్నీ ఆ విద్యతో పాటు వస్తాయేమో! అసలు నీ మట్టుకి నీకు ఎంత గౌరవం చేస్తుందో! అత్తయ్యగారూ! అత్తయ్య గారూ అంటూ ఏమిటే నీ వెర్రికాని కట్నం పట్టుకు వచ్చిన పిల్ల గర్వంతో విఱ్ఱవీగుతూ ఉంటుందే కాని, యిలా నమ్రతగాను– విధేయత గాను ఉంటుందటే? అలా ఆయన దాన్ని పొగుడు తుంటే తనకి మహా చిరాకేసింది

చాల్లెండి మీ పొగడటం! దానికి వినయ– విధేయతలు, మనం అంటే అభిమానం ఉంటే అబ్బాయి చేత ఉత్తరమే వ్రాయించేది

అది వ్రాయించడ మేమిటే? వాడ్ని రాయొద్దని అదేమైనా ఆపు చేసిం దేమిటి?

అయ్యో రాత! మీకేం తెలుసు? ఆడది తల్చుకుంటే యిష్టం లేని వాడిచేత ఒప్పించనూ గలదు, యిష్టం ఉన్న వాడిచేత మాన్పించనూ గలదు

తను అన్న మాటలకి తనకేసి ఆయన అదోలా చూసి ఏదో పాత సంగతి జ్ఞప్తికి వచ్చినట్లు మొహం పెట్టి వెటకారంగా, అహా అలాగా! అవునవును జ్ఞాపకం వచ్చింది అలాగే నువ్వన్నది నిజమే సుమా? అన్నారు తన మాటకి ఆయన వెటకారంగా

ఎప్పటిదో మన సంగతి ఎందుకు? యిప్పుడు వీడు రాకపోవటానికి, అప్పుడు మీరు మీ చెల్లెలి పెళ్ళికి సాయం చెయ్యక పోవటాన్కి పోలిక లేదూ? మీ నాన్నగార్కి మీరు కాకపోతే మరో కొడుకు, మరో కొడుకు ఉన్నారు మన కెంత మందున్నారు? వీడొక్కడేగా? పైగా మీ చెల్లి పెళ్ళికి మన మెంత అప్పులో ఉన్నామో తెల్సా? అందుకే సాయం చెయ్యలేక పోయాం అయినా మీతో వాదిస్తూ కూర్చోటాన్కి నా కెక్కడ ఖాళీ? అవతల చెయ్యవలసినవి చాలా ఉన్నాయి అవన్నీ ఒక్క చేతిమీద చేసుకోవాలి డబ్బు పంపకపోతే మానె! మనుష్యులైనా వచ్చి చేతికి ఆసరా అయితే బాగుణ్ను ఉత్తరం వస్తే కేసయ్యింది

ఇలా రెండు మూడు రోజుల్నించి యింట్లో జరుగుతున్న సంభాషణలను జ్ఞప్తికి తెచ్చు కుంటూ పప్పు వేయించడం పూర్తి చేసి తిరగలి తేవటం కోసం తిరిగి పెరట్లోకి వెడుతుంటే హాల్లోంచి రఘునాదం వేసిన కేక విన్పించింది అన్నపూర్ణకు

ఉండండి వస్తున్నా! చేతిలో పనుంది సౌమ్య కాలేజీ నుంచి వచ్చిందా?. ఏమిటో . తెల్లారితే పెళ్ళి కూతుర్ని చేయాలి శలవు పెట్టకుండా ఇంకా కాలేజీకి వెళ్ళటం ఏమిటో!! యింట్లో నేను అంటున్న మాట ఎవరూ విన్పించుకోరు కదా!! అబ్బబ్బా! ఏమిటా కేకలు?. వస్తున్నానంటే రాని అబ్బాయి మీద, కోడలు మీద రాదు కాని– ఒక్క క్షణం ఊపిరి తీసుకోకుండా పని చేస్తున్న నా మీద కోపం వస్తుంది మీకు" అంటూ హాల్లో ప్రవేశించిన అన్నపూర్ణకు, సోఫాలో ఉన్న పెట్టె, బెడ్డింగు చూడగానే తెల్లబోయింది 'యివెక్కడవండి?' అని అడిగే లోపుగా మెట్లు ఎక్కుతున్న కోడలు, ఆటో వాడికి డబ్బిచ్చి పంపిస్తున్న కొడుకు కన్పించారు వాళ్ళను చూసే సరికి అన్నపూర్ణ మొహం అంతమయింది

హమ్మయ్యా వచ్చారా? యింకా రాలేదు ఏమిటీ



వీళ్ళు? పెళ్ళికి రారేమిటి చెప్మా అంటూ తెగ ఆందోళన పడుతున్నా! అంది.

విజయ్ వెంటనే "అదేమిటమ్మా! ఎందుకు రాము?.... చెల్లెలి పెళ్ళికి రాకుండా మానేసే వారెవరైనా ఉంటారా?"

"ఉండకేం? నిక్షేపంలా!.... భార్య నోటికి జడిసి, చెల్లెలి పెళ్ళికి డబ్బు సర్దక పోయాననే సిగ్గుతో అసలు పెళ్ళికి వెళ్ళకుండా మానేసిన వారున్నారు- లోకంలో. ఏమంటావే పూర్ణా?" అంటూ అన్నపూర్ణ వైపు చురుగ్గా చూసాడు రఘునాధం.

ఆ చూపులోని వ్యంగ్యం గుండెలకు తగిలి కోపంతో, "చాల్లెండి! అంత ప్రయాణం చేసి వచ్చిన పిల్లల్ని హాల్లో నిలబెట్టి కబుర్లు మీరూనూ! వెళ్ళండ్రా! లోపలకి వెళ్ళి స్నానం గట్రా చెయ్యండి. ఈ లోపుగా అన్నం వడ్డిస్తాను. ప్రొద్దుననగా ఎప్పుడు తిన్నారో ఏమిటో!" అంటూ అడుగు కదిపింది అన్నపూర్ణ.

* * * * * *

అమ్మాయిని పెళ్ళి కూతుర్ని చేసారు. ఇంట్లో పెళ్ళి పనులు జోరుగా సాగుతున్నాయి. ఓ ప్రక్క నుంచి ఆడపడుచుని వేళాకోళం చేస్తూ, నవ్విస్తూ, కవ్విస్తూ మరో ప్రక్కని తన చెయ్యి ఆసరాగా చేతిలోని పని అందుకుంటూ నడుం వంచి, నిముషం ఖాళీగా కూర్చోకుండా. గిర్రున చక్రంలా తిరుగుతూ అన్ని పనులు చక్కబెడుతున్న పద్మజని- తండ్రిని కుర్చీలోంచి కదల నీయకుండా బజారు సరుకులు తేవటం దగ్గర్నుంచి, పందిళ్ళు, పాకలు వేయించడం దాకా అన్నీ తనే అతి చాక చక్యంగా చూస్తూ ఒక్క క్షణం కూర్చోకుండా శ్రమపడుతున్న విజయ్‌ను చూసేసరికి అన్నపూర్ణ కళ్ళు గర్వంతో మెరిసాయి- నాకేకదా అటువంటి కొడుకు, కోడలు ఉన్నారన్న సంతృప్తితో.

'అయితే అబ్బాయి అనుకున్న ప్రకారం డబ్బు తెచ్చి ఆయనకు సహాయం చేసాడా? కోడలు కుండే బంగారం నెక్లెస్ మెళ్ళో వేసుకోదేం? ఏమయినట్టు?"

ఆ రెండు ప్రశ్నలకి మాత్రం సమాధానం దొరక్క అన్నపూర్ణ తెగ ఆందోళన పడుతోంది.... పోనీ, వాడిని అడుగుదా మంటే పనివాళ్ళతో, ఒక్కొక్కరు దిగుతున్న చుట్టాలతో యిల్లంతా తెగ నిండి పోయి ఏకాంతమే దొరకటం లేదు. ఎప్పుడేది అడుగుదా మన్నా ఎవరో ఒకళ్ళు పక్క ఉంటూనే ఉన్నారు.

బాజాలు, మంత్రాలు, తలంబ్రాలు, అలక పాన్పులు, విందులు, పెళ్ళివారు, చుట్టాలు, నవ్వులు, కేకలు, కేరింతలు ఝామ్మంటూ జరిగింది పెళ్ళి.

కూతురికి చీరా, సారె పెట్టి అత్తారింటికి పంపుతూ తలుపు వారగా నిల్చుని ఉన్న పద్మజను చూసి.

"ఆడపిల్లకి ఉన్న దాంట్లో త్రుణమో, పణమో పెట్టి అత్తారింటికి పంపటం అప్పుడా ముచ్చటాను. అంతేకానీ. మరీ కొబ్బరి బొండం. పళ్ళ కిచ్చి పంపటం మా వెధ్ధ నామోషి సుమా పౌరుషవంతులకి.... అయినా చీర, సారె ఏం పెట్టకుండా అత్తారింటికి పిల్లని పంపటం మా యింటా వంటా లేదు." అంది గర్వంగా అన్నపూర్ణ.

ఆ మాటలు తనను ఉద్దేశించి అన్నవేనని గ్రహించి కూడా పద్మజ జవాబేం చెప్పలేదు. కాలి బొటన వ్రేలితే గచ్చుమీద రాస్తూ, కొంగు చివర వ్రేలికి చుట్టుకుంటూ తల వంచుకుని నిలబడింది.

వంట బ్రాహ్మణులకి, చాకళ్ళకి, బేండ్ మేళానికి ఇవ్వవలసిన డబ్బు ఇచ్చేసి మిగిలిన చిల్లర తండ్రికి యివ్వటాన్కి వెళుతున్న విజయ్ చెవిలో అన్నపూర్ణ మాటలు పడ్డాయి. అతనికి పద్మజ మౌనంగా నిలబడి ఉన్న దృశ్యం కంటపడింది. అందుకే అక్కడికి వచ్చి-

"ఏంటమ్మా అంటున్నావు?.... చీరలూ, సారెలూ, వాటి విలువ ఎంతమ్మా? లక్షలకు లక్షలు విలువ చేసే మన సౌమ్యకంటే ఎక్కువా?.... మన చెల్లాయి విలువ తెలియక దాని అత్తారు చీరలు, సారెలు మీద మోజు పడ్డారు. కానీ పద్మ అత్తింటి వారంటే దాని విలువ తెల్సు కనుక చీర, సారె పెట్టమని అడగ లేదు. ఏమిటో ఈ పాత కాలపు సంగతులు.... పోనిద్దు!.... చీర లేమిటి? సారె లేమిటి? బంగారం లాంటి మనుష్యులు కావాలి కాని. నీకూ అలాగే అమిరారు.... సాక్షాత్తు లక్ష్మీదేవి లాంటి కూతురు. సరస్వతి లాంటి కోడలూనూ, ఏమంటావ్?" అంటూ నవ్వాడు విజయ్.

"ఆఁ! నా అదృష్టమే చెప్పాలి. అవునూ, అన్నట్టు బంగారం అంటే జ్ఞాపకం వచ్చింది. ఏమే పద్మా! నీ నెక్లెస్ ఏదీ? ఏమయిందీ? మెళ్ళో వేసుకోవేం? పెళ్ళి కొచ్చినప్పటి నుంచి చూస్తున్నాను." అంది. ఆ మాటలకు తల ఎత్తి చూసిందే కాని, సమాధానం చెప్పలేకపోయింది పద్మజ. ఈ సారి విజయ్ కూడా తల వంచేసాడు.

"ఏం? జవాబు చెప్పవేం? మీ ఆడపడుచు పెళ్ళికి ఎందుకు పెట్టుకో లేదు?"

విజయ్, పద్మజలు ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు కాని సమాధాన మేమీ చెప్ప లేదు.

"చెప్పటాన్కి ఇష్టం లేకపోతే చెప్పు, నేన్నూ మాట్లాడకుండా ఊరు కుంటాను. అంతేకాని ఏం మాట్లాడకుండా ఉంటి నే ఓర్చలేను. నువ్వయినా చెప్పరా, కోడలు నెక్లెస్ ఏమయిందో?" అంటూ నిలదీసింది అన్నపూర్ణ.


యింతలో హాల్లోంచి రఘునాధం "వాళ్ళిద్దర్ని అలా నిలదీసి అడిగితే వాళ్ళేం సమాధానం చెప్తారే?.... నీకు. కోడలి నెక్లెస్ కదా కావల్సింది?.... ఇదిగో!!" అంటూ అక్కడికి వచ్చాడు.

మావగారి చేతిలోని నెక్లెస్ చూసి తెల్లబోయింది పద్మజ. అంతకంటే ఎక్కువ తెల్లబోయాడు విజయ్. ప్రశ్నార్థకంగా ఒకళ్ళ నొకళ్ళు చూసుకున్నారు. నెక్లెస్ అయన దగ్గర ఎందుకుందో అర్థం కాలేదు అన్నపూర్ణకి.

వాళ్ళ ముగ్గురి కంగారు చూసి నవ్వుకుంటూ "అమ్మాయి పద్మా! ముందీ నెక్లెస్ పెట్టుకుని గదిలో కూర్చున్న నా స్నేహితుడు గుర్నాధంకి కాఫీ, టిఫిను పట్టుకెళ్ళమ్మా!" పురమాయించాడు.

పద్మజ నెక్లెస్ అందుకుని తడబడుతూ వంటింట్లోకి నడిచింది.

"గుర్నాధం వచ్చి ఎంత సేపయింది? ఎన్నాళ్ళయింది అతన్ని చూసి. అతనికి శుభలేఖ పంపించ లేదా మీరు? పెళ్ళయ్యాక వచ్చా డేమిటి?" అని గుర్నాధంను పలకరించటాన్కి అక్కడ నుండి వెళ్ళి





# న్యాయపీఠం



బి.బి.రావు. ఎమ్.ఏ.ఎల్ఎల్.బి.

బీహార్‌లోని జమ్‌షెడ్‌పూర్‌లో తివారి అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. అతని భార్య నీలిమా ప్రియదర్శిని. ఆమె సుప్రీమ్ కోర్టు ఛీఫ్ జస్టిస్‌కు 1987 సంవత్సరం జనవరి 15 తేదీన పిటిషన్ పంపుకున్నది. తన భర్త అన్యాయంగా గృహ నిర్బంధంలో వుంచాడని, ఆమెను రక్షించవలెనని వేడుకొన్నది. ఆ పిటిషన్ మార్చి 27వ తేదీన సుప్రీమ్‌కోర్టు జడ్జీలు థక్కర్, మరియు బి. సి. రే ముందు విచారణకు వచ్చింది. సుప్రీమ్ కోర్టుకు ఆమె 1986 నవంబర్ 21వ తేదీన పిటిషన్

## ఆడదంటే అలుసా?

పెట్టినప్పటికీ అది సుప్రీమ్ కోర్టులో జనవరి 15వ తేదీన రిజిస్టర్ చేసినట్లు గుర్తించారు. విషయము ఇంత తీవ్రముగా వున్నప్పటికి సుప్రీమ్‌కోర్టు ముందు ఈ పిటిషన్ మార్చి 27వ తేదీన విచారణకు రావడం మాకు షాక్ కలిగించిందని జడ్జిలు పేర్కొన్నారు. ఇంతకంటే అర్జెంట్ విషయం ఎక్కడుంది? ఇంత ఆలస్యం చేసినందుకు బాధ్యులు అయిన ఉద్యోగులపై క్రమశిక్షణ చర్య తీసుకొనాలని ఛీఫ్ జస్టిస్‌ను కోరుతున్నాము అన్నారు. పిటిషన్ పోస్టులో వచ్చింది కనుక ఇప్పటికే ఆలస్యం అయినందున విచారణ చెయ్యడానికి ఇక ఏమాత్రము కాల వ్యవధి లేదు. అందుచేత తివారి వెంటనే నీలిమా ప్రియదర్శినిని జమ్‌షెడ్‌పూర్‌లోని ఛీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలని సుప్రీమ్‌కోర్టు వారు ఆదేశాలు జారీ చేశారు. బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కూడా పోలీసుల ద్వారా ఈ ఉత్తర్వులు అమలు చెయ్యించాలి. ఛీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కూడా తన ఛాంబర్‌లో నీలిమా ప్రియదర్శినిని అడిగి నిజం తెలుసుకోవాలి. ఆమెకు ఇష్టం లేకుండా ఆమెను గృహంలో నిర్బంధించి ఉంచినట్లు మేజిస్ట్రేట్ గుర్తించినట్లయితే ఆమెను తక్షణం విడుదల చేసి పోలీసు రక్షణతో ఆమెకు ఇష్టమైనచోటుకు పంపించాలి. ఆతర్వాత ఆ విషయం సుప్రీమ్ కోర్టుకు తెలియపర్చాలి అని సుప్రీమ్ కోర్టువారు మేజిస్ట్రేటుకు ఆదేశాలు జారీ చేశారు. నీలిమాప్రియదర్శిని యొక్క స్వేచ్ఛకు, రక్షణకు భంగం కలుగకుండా చర్య తీసుకొనడానికి పోలీస్ ఆఫీసర్లకు సమాచారం పంపడం జరుగుతుందని బీహార్ రాష్ట్రం తరఫున కౌన్సిల్ హామీ ఇచ్చినట్లు సుప్రీమ్ కోర్టు పేర్కొన్నారు. ఏప్రిల్ 10వ తేదీన తగు వుత్తర్వుల కొరకు ఛీఫ్ జస్టిస్ అధ్యక్షతనగల సుప్రీమ్ కోర్టుకు ఈ విషయం నివేదించాలని కూడా సుప్రీమ్‌కోర్టు జడ్జీలు వుత్తర్వులు జారీ చేశారు. ●

పోయింది అన్నపూర్ణ.

"గు....ర్నా.... ధ....ం .... గుర్నాధం అంటే?" అంటూ విజయ్ జ్ఞాపకం తెచ్చుకోవటాన్కి ప్రయత్నిస్తున్నాడు.

రఘునాధం నవ్వుతూ, "అదేరా! పట్నంలో నువ్వు కోడలి నెక్లెస్ మొదట తాకట్టు పెట్టబోయి, తర్వాత అమ్మేసావు చూసావా! ఆ కొట్టు యజమానే ఈ గుర్నాధం...."

"నాన్నా!" అన్నాడు విజయ్ బేలగా.

"వెర్రినాయనా! చెల్లెలి పెళ్ళికి డబ్బేమైనా ఉంటే సర్దరా అని నేను వ్రాస్తే, భార్య వస్తువు అమ్మి డబ్బు సర్దుతావా?.... నా దగ్గర లేదు నాన్నా! అని చనువుగా ఓ ఉత్తరం ముక్క వ్రాయలేక పోయావురా?.... నువ్వు ఇలా ఎక్కడ బాధపడి సర్దుతావోనని భయపడే మొదట్లో నీకు వ్రాయ నన్నాను. నువ్వు మొదట తాకట్టు పుస్తకంలో ఫలానా అని వ్రాయగానే గుర్నాధం "ఓహో" అని అది

## "చెల్లెలి పెళ్ళి"

వసిగట్టి నీకు డబ్బు ఏం అవసరం వచ్చిందోనని కొంచెం ఎక్కువ ముట్టచెప్పడం కోసం తాకట్టు కాకుండా ఏకంగా అమ్మకంగా తీసుకుని నాల్గువేల అయిదొందలకు అయిదు వేలు నీకు ముట్ట చెప్పాడుట. నువ్వు నాకిచ్చింది అయిదు వేలేగా? ఆ తర్వాత నా శుభలేఖ అంది వస్తూ ఈ నెక్లెస్ తెచ్చాడుట. పెళ్ళి రోజున రావటాన్కి అతనికి రిజర్వేషన్ దొరక లేదుట. దాంతో అర్థ మయింది నీకు డబ్బెలా వచ్చిందో!"

తప్పు చేసిన వాడిలా చేతులు నులుపుకుంటూ, "అది కాదు నాన్నా!" అంటూ ఏదో చెప్పబోయాడు.

రఘునాధం కొడుకు తల ఆప్యాయంగా నిమురుతూ, "నువ్వు నాకేం చెప్పనక్కర్లేదురా! నా కంతా అర్థ మయింది. చెల్లెలి పెళ్ళి చేయాలన్న కోరిక ఎంత బలంగా ఉంటుందో నాకు తెల్సురా! వెనుకటి కోమాటు నీ పరిస్థితే నాకూ వచ్చింది. మా చెల్లెలి పెళ్ళికి కొద్దిగా డబ్బు సాయం చెయ్యమని మా నాన్న వ్రాస్తే ఎలాగైనా డబ్బు పంపించాలని నా ప్రాణం గిలగిల్లాడి పోయింది. నేను మీ అమ్మకు నెల నెలా యిస్తున్న డబ్బు కూడ బెట్టి వెయ్యి రూపాయలు చేసి బ్యాంకులో వేసింది. ఆ డబ్బు తీద్దామను కున్నాను. మీ అమ్మ ససేమిరా వీల్లేదంది. పెద్ద రగడ చేసింది. అలగటం, అన్నం మానేయటం, ఒట్టు సత్యాగ్రహాలు. మీ రా వెయ్యి రూపాయలు తీసారంటే నా మీద ఒట్టే. తీశారంటే నా మీద ఒట్టు. ఈ బెదరింపులు, హుంక రింపులు తల్చుకుంటే ఇప్పటికి భయంగా ఉంది. ఆ డబ్బు నేను సంపాదించింది. నీ యిష్ట మేమిటని నేనడిగితే విన్పించు కుంటేనా! అగ్గిమీద గుగ్గిలం అయి అసలు మీ సంపాదన ఎంత? నే కలో తిన్నానో, గంజే త్రాగానో మీకేం తెల్సు! పిల్లలు ఎదుగు తున్నారని జాగ్రత్త చేసాను కనుకనే మీ కా డబ్బు ఈ రోజు కన్పిస్తోంది. మా వాళ్ళు కట్నం యిచ్చిన డబ్బేనా దాచారా? పైగా ఈ డబ్బు దాచటం అంతా మీ ప్రజ్ఞ క్రిందే చేస్తారేమిటి? ఆడది తల్చుకుంటే ఏదయినా దాచగలదు. ఈ డబ్బు మీ చెల్లి పెళ్ళికి పంపటాన్కి వీల్లేదు. అవసరం అయితే మీ అన్న దమ్ముల్లో ఎవరో ఒకరు సర్దుతారు లెండి. అంటూ అడ్డం పడిపోయింది. ఇంక చేసేది ఏమీ లేక ఊర్కున్నాను. డబ్బు సర్దలేక పోయాననే సిగ్గుతో దాని పెళ్ళికి.... నేను ప్రాణం కంటే కూడా ఎక్కువగా చూసుకునే నా చిన్నారి చె.... ల్లె.... లి.... పెళ్ళి.... కి...."

"ఊర్కోండి నాన్నా! ఎప్పుడో జరిగిందానికి ఇప్పుడు బాధపడతారు దేనికి?" అన్నాడు విజయ్ డగ్గుత్తికతో.

"అంతేలే!.... కానీ, నా కొడుకువైన నువ్వు నా కంటే ఎంతో నయం. చెల్లెలి పెళ్ళికి నడుం కట్టి భాద్యత వహించావు. అసలు అభినందించ వలసింది నిన్ను కాదురా! దాన్ని.... పద్మజని. ఆడపడుచు పెళ్ళికి డబ్బు అవసరం అనే సరికి తన మీది ఆభరణం కూడా అమ్మెయ్య టానికి అంగీకరించింది.... ఎంత ఉన్నతు రాలురా నీ భార్య.... నిజానికి కోటి రూపాయలు పెడితే మాత్రం ఇటువంటి కోడలు దొరుకు తుందట్రా? ఆడది కాదంటే నువ్వు మాత్రం ఏం చేయ గలవు? అందుకే.... అందుకే.... నువ్వు నా కంటే అదృష్టవంతుడివిరా! మీ రిద్దరూ, మా యిద్దరి కంటే మీ బాధ్యత చక్కగా నిర్వహించారు. మేం ఏమిటి? చెల్లెలి పెళ్ళికి వెళ్ళకుండా యింట్లో దొంగల్లా దాక్కొన్నాం! ఏలాగైనా ఇప్పటి పిల్లలు.... యిప్పటి పిల్లలు...." అంటుంటే రఘునాధం గొంతు బొంగురు బోయి కంట్లోంచి ఆనందాశ్రువులు రాలాయి."

విజయ్ తల మీద ఆశీర్వదిస్తున్న అభినందనల జల్లుంది. ●